పత్రికా ప్రకటన

# ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, పండుగ సందర్భంగా కిరాణాలు & ఎంఎస్‌ఎంఈలకు అండగా నిలిచేందుకు 12 నూతన నగరాల్లోకి విస్తరణ

**- 12 నూతన నగరాల్లో ఫ్యాషన్ కేటగిరీలో విస్పష్ట విస్తరణ, కిరాణాలు మరియు ఎస్‌ఎంబీలకు డిజిటల్ కామర్స్ వ్యాపారం మరింత చేరువ**

**బెంగళూరు, సెప్టెంబర్ 24, 2020ః**

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, భారతదేశం యొక్క కంపెనీ అయిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క బీ2బీ మార్కెట్ ప్లేస్ దేశంలో 12 కొత్త నగరాల్లోకి విస్తరిస్తున్నట్లు నేడు ప్రకటించింది. రిటైల్ ఎకో సిస్టమ్‌కు సంబంధించి వన్ స్టాప్ డిజిటల్ మార్కెట్ ప్లేస్ అందుబాటులోకి తేవడం ద్వారా చిన్న, మధ్యతరహా వ్యాపారవేత్తలకు విస్తృత శ్రేణి ఎంపిక అవకాశం కల్పించనున్నట్లు ప్రకటించింది. ఫ్యాషన్ కేటగిరీలో ఈ నగరాల్లోకి విస్తరించిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ కిరాణాలు మరియు ఎంఎస్‌ఎంఈలు డిజిటల్ మార్పును సొంతం చేసుకోవాలని, తద్వారా వేగంగా వృద్ధి చెంది తమ వినియోగదారులను పరిరక్షించుకోవడంతో పాటుగా లాభాలను సైతం అదే రీతిలో వృద్ధి చెందించుకోవడం లక్ష్యంగా కృషి చేస్తోంది.

పండుగను పురస్కరించుకొని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఘజియాబాద్, ఫరిదాబాద్, మైసూర్, చండీఘడ్ ట్రైసిటీ, మీరట్, ఆగ్రా, జైపూర్, థానే-బివండి-ఉల్వన్‌సాగర్, గ్రేటర్ ముంబై, వాసయి-విరార్-మీరా-భయనదర్, థానే (కళ్యాణ్-డోండివ్లి) మరియు థానే (నవీ ముంబై) తన సేవలు అందుబాటులోకి తెస్తోంది.

**ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ ఆదర్శ్ మీనన్** ఈ సందర్భంగా మాట్లాడుతూ, ``పండుగ సమయం సమీపిస్తున్న తరుణంలో 12 నగరాల్లోకి మేం విస్తరిస్తున్నందుకు, ఎంఎస్‌ఎంఈలకు మరియు కిరాణదారులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నందుకు మేం సంతోషిస్తున్నాం. ట్రెండీ జైపూరీ కుర్తీల నుంచి మొదలుకొని మైసూర్ సిల్క్ చీరల వరకు, చిన్న తరహా వ్యాపారవేత్తలకు డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవకాశం కల్పించి మరింత శక్తివంతంగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తోంది. మా సేవలు అందుబాటులోకి వచ్చిన నాటి నుంచి  అనేక లీడింగ్ బ్రాండ్లతో ఒప్పందం కుదుర్చుకున్నాం. డిజిటల్ విప్లవం ద్వారా చిన్నతరహా వ్యాపారేవత్తలు మరియు కిరాణాదారులు సులభంగా వ్యాపారం చేసుకోగలగడం, మైక్రో మార్కెట్ లెవల్ బీ2బీ మరియు బీ2సీ నుంచి ఎదిగేందుకు సహకరించడం, ఫ్లిప్‌కార్ట్ ఎకోసిస్టమ్ ద్వారా వినియోగదారుల యొక్క డిమాండ్‌లను అర్థం చేసుకోవడం, ముఖ్యంగా వారి ప్రాంతంలోని డిమాండ్‌లను అర్థం చేసుకోవడం ద్వారా సరైన ఉత్పత్తులు కొనుగోలు చేయడం మరియు అమ్మడం వారికి తెలియజేయగలం. మా కార్యాచరణ వల్ల ఎంఎస్‌ఎంఈలు, కిరాణాలు ఎంతో వృద్ధి చెందడం , తద్వారా లక్షలాది కొత్త మరియు నూతన ఉపాధి అవకాశాలు భారతదేశంలో కల్పించడం మాకెంతో సంతోషంగా ఉంది`` అని వెల్లడించారు.

ఈ సంవత్సరం చివరి నాటి, హోం & కిచెన్ మరియు గ్రోసరీ కేటగిరీలలోకి విస్తరించాలనే లక్ష్యంతో ఫ్లిప్‌కార్ట్ కృషి చేస్తోంది.

ప్రముఖ బ్యాంకులు మరియు ఎన్‌బీఎఫ్‌సీలతో కుదుర్చుకున్న ఒప్పందం వల్ల ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వినియోగదారులు సులభంగా రుణ సదుపాయం పొందగలరు. విస్తృత శ్రేణిలో ఉన్న ఫ్లిప్‌కార్ట్ అష్యూర్డ్ ప్రొడక్ట్స్, సులభంగా మరియు సౌకర్యవంతంగా ఆర్డర్ చేయగలగడం మరియు రిటర్న్ చేయడం, వేగంగా మరియు నేరుగా సదరు దుకాణానికే ఉత్పత్తులు రవాణా చేయడం, సులభంగా ఆర్డర్ ట్రాక్ చేయడం వంటి సౌలభ్యాలు వారు పొందవచ్చు.

ఫ్లిప్కార్ట్ హోల్‌సేల్ టీం కలిగి ఉన్న బలమైన మర్చండైజింగ్ అనుభవం వల్ల భాగస్వాములు ప్రయోజనం పొందగలరు. బ్రాండ్లతో కలిగి ఉన్న బలమైన అనుబంధం వల్ల వాటిని మరింతగా ప్రజలకు అనుబంధం చేయడం మరియు మరింతగా అభివృద్ధి చెందించడం మరియు కిరాణాదారులు మరియు చిన్న మధ్యతరహా వ్యాపారవేత్తలకు మరింతగా చేరువ చేయడం, వారిని మరింత ఎదిగేలా చేయడం సాధ్యమవుతుంది.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ టీం కలిగి ఉన్న బలమైన మర్చండైజింగ్ అనుభవం వల్ల భాగస్వాములు ప్రయోజనం పొందగలరు. బ్రాండ్లతో కలిగి ఉన్న బలమైన అనుబంధం వల్ల వాటిని మరింతగా ప్రజలకు అనుబంధం చేయడం మరియు మరింతగా అభివృద్ధి చెందించడం మరియు కిరాణాదారులు మరియు చిన్న మధ్యతరహా వ్యాపారవేత్తలకు మరింతగా చేరువ చేయడం, వారిని మరింత ఎదిగేలా చేయడం సాధ్యమవవుతుంది.

భారతదేశ విపణి వృద్ధి పథంలో కొనసాగుతోంది. 12 నగరాల్లో ఈ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వైపు ముందడుగు వేసినట్లు అవుతుంది. కిరాణాలు మరియు చిన్నతరహా వ్యాపారవేత్తలకు వ్యాపార నిర్వహణ మరింత సులభతరం చేయడం ద్వారా భారతదేశ రిటైల్ వ్యాపార రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న వీరిని మరింత వృద్ధి పథంలోకి తీసుకువెళ్లడం సాధ్యమవుతుంది. ఫ్లిప్‌కార్ట్ ద్వారా సొంతంగా అభివృద్ధి చేయబడిన టెక్నాలజీ సామర్థ్యాలు, ఈ కామరర్స్ కన్స్యూమర్ సెగ్మెంట్‌లో ఉన్న విస్తృత శ్రేణిలో కలిగి ఉన్న నాయకత్వం వల్ల భారతదేశం యొక్క రిటైల్ పరిశ్రమను మరింతగా అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

మరింత సమాచారం కోసం https://flipkartwholesale.com/ను సందర్శించవచ్చు.
గూగుల్ ప్లేస్టోర్‌లో కూడా ఫ్లిప్‌కార్ట్ హోల్ సేల్ యాప్ లభిస్తుంది.

**About the Flipkart Group**

The Flipkart Group is one of India's leading digital commerce entities and includes group companies Flipkart, Myntra, and PhonePe. Started in 2007, Flipkart has enabled millions of consumers, sellers, merchants and small businesses to be a part of India's e-commerce revolution, with a registered customer base of over 250 million, offering over 150 million products across 80+ categories. Our efforts to democratize e-commerce in India, drive access and affordability, delight customers, create lakhs of jobs in the ecosystem and empower generations of entrepreneurs and MSMEs has inspired us to innovate on many industry firsts. The recent launch of Flipkart Wholesale, our new digital marketplace, is a testament to our commitment to accelerate the growth of kiranas and MSMEs in India. Flipkart is known for pioneering services such as Cash on Delivery, No Cost EMI and easy returns – customer-centric innovations that have made online shopping more accessible and affordable for millions of Indians. Together with Myntra, which holds a prominent position in the online fashion market, PhonePe, India's fastest growing digital payments platform, and now Flipkart Wholesale, the Flipkart Group will continue to steer the transformation of commerce in India through technology.

**For more information, please write to media@flipkart.com**